


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట
బుధవారం 11 మార్చి 2026

## రంజాన్ పండుగను అందరూ ఐక్యతతో
# సేవభావంతో జరుపు కోవాలి
### రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ మేజర్ న్యూస్:**
హుస్నాబాద్ పట్టణంలోని కేజేఆర్ గార్డెన్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈరోజు ముస్లిం సోదరులకు ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై వారితో నమాజ్ చేసి వారితో కలిసి భోజనం చేశారు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న మైనార్టీ సోదరీ సోదరుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్ విందు డిన్నర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మైనార్టీ నాయకులతో కలిసి ఇఫ్తార్లో పాల్గొని ఉపవాస దీక్షలను విరమించారు అనంతరం ఏర్పాటు చేసిన డిన్నర్ కార్యక్రమంలో పాల్గొ ని మైనార్టీ సోదరులతో ఆత్మీయంగా ముచ్చటించారు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం త్యాగం సహనం సేవా భావానికి ప్రతీక తెలిపారు ఈ నెలలో ముస్లింలు ఉపవాసా దీక్షలు పాటిస్తూ ప్రార్ధనలు చేయడం ద్వారా సమాజంలో శాంతి సౌభ్రాతత్వం నెలకొనాలని కోరుకుంటారని పేర్కొన్నారు ప్రతి సంవత్సరం ఇలాగే రాష్ట్ర ప్రభుత్వం తర పున ఇఫ్తార్ విందు




మిగతా 2 లో..

## ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్
# దరఖాస్తులు పరిశీలించాలి
### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




**చిన్న శంకరం పేట మేజర్ న్యూస్.**
...ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను శాశ్వతంగా పరిష్కరించాలనీ,కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం

మిగతా 2 లో..

## మహిళలు పట్టుదల, ఆత్మవిశ్వాసంతో
# ముందుకు సాగాలి
### టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**
సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే మహిళలు ప్రతి రంగంలో అద్భుతాలు

మిగతా 2 లో..

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో...
## విస్తృతంగా సేవా కార్యక్రమాలు.....



10 లో..

## మున్సిపల్ పురోభివృద్ధి చేస్తాం.

ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం.
చేతల్లో చేసి చూపుతాం.
కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభంలో..
మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.




2 లో..

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో
# ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం కీలకం
### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి...**
.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 99 రోజులపాటు విజయవంతంగా అమలు చేయడంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 12వ తేదీన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు నిర్వహించనున్న శిక్షణ




మిగతా 2 లో..



# మున్సిపల్ పురోభివృద్ధి చేస్తాం.




**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దామని మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు స్పష్టం చేశారు.మంగళవారం నాడాయన స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్యతో కలిసి కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన అభివృద్ధి మంత్రం మాట నిలబెట్టుకుంటామన్నారాయన. పార్టీలకు అతీతంగా ప్రజలతో మమేకమై ఎవరికి ఏ ఆపద వచ్చినా చేసి పెడతామని హామీ ఇచ్చారు.మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య మాట్లాడుతూ ఒక గృహిణిగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన తాను పార్టీలు ప్రక్కన పెట్టి పనులు చేసి పెడతానన్నారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ గతంలో లా కాక ఇప్పుడు మైనంపల్లి హనుమంతరావు నేతృత్వంలో రామాయంపేట మున్సిపల్ పూర్వభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.కౌన్సిలర్ బెజవాడ నాగరాజు మాట్లాడుతూ ప్రజలకు ఏదేని ఆపద వస్తే ఇంటికి వెళ్లి తమ వంతు సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, అమర సేనా రెడ్డి, రమేష్ రెడ్డి,చింతల యాదగిరి,సరాఫ్ శ్యామ్,అనిల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండారు మహేందర్ రెడ్డి, నిజాంపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేశం గౌడ్, రంగ రాజా కిషన్,దేమే యాదగిరి,శ్రీధర్ రెడ్డి, రవిపల్లి రవీందర్ రెడ్డి, పంజా మహేందర్, చింతల స్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత, కౌన్సిలర్లు దేవుని రంజిత్,బైరం స్వప్న,పుట్టి సందీప్,రవి నాయక్ లు ఉన్నారు.

# మహిళలు పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి



(మొదటి పేజీ తరువాయి..)

సృష్టించగలరని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి అన్నారు.తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల యూనియన్ (టీఎన్జీవోస్) ఆధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని ముందుకు సాగాలని సూచించారు.మహిళలు ఏ రంగంలో ఉన్నా తమ బాధ్యతలను మరువకుండా అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఎదగాలని ఆమె అన్నారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడం, క్యాంటీన్ల నిర్వహణ, యూనిఫామ్ లు కుట్టే బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించడం వంటి పలు చర్యలను ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. వచ్చిన అన్ని అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా, సామాజికంగా మరింత ఎదగాలని సూచించారు.అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ, మహిళలు సహనం, పట్టుదలకు ప్రతిరూపాలని అన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ధైర్యంగా ముందుకు సాగుతూ తమ ప్రతిభను చాటుకుంటున్నారని తెలిపారు. కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగ విధులను సమన్వయం చేసుకుంటూ ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మహిళా ఉద్యోగులకు సూచించారు.మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగుల కోసం నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి ఈ సందర్భంగా బహుమతులు ప్రదానం చేశారు. అంతకుముందు మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి విజయలక్ష్మి, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ, కార్యదర్శి రవి, కోశాధికారి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, శ్రీకాంత్, రాష్ట్ర మహిళా కార్యదర్శి నిర్మలా రాజకుమారి, హెచ్‌డబ్ల్యుఓ రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, పంచాయితీ కార్యదర్శుల రాష్ట్ర అధ్యక్షులు బలరాం, సుధామణి, లక్ష్మి, సుధారాణి, వెంకటేశం, యాదవ్ రెడ్డి, షరీఫ్, జగన్, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం కీలకం

(మొదటి పేజీ తరువాయి..)

కార్యక్రమంపై మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్‌లకు ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమం ద్వారా పాలనపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించబడుతుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లాల కలెక్టర్ల కు సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణకు ఇప్పటికే షెడ్యూల్ ఖరారు చేయబడిందని, దాని ప్రకారం జూన్ 12వ తేదీ వరకు చేపట్టనున్న కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడానికి అన్ని జిల్లాల అధికార యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని సిఎస్ తెలిపారు. ప్రజాప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పని చేస్తే ప్రజలకు మెరుగైన ఫలితాలు అందుతాయని ఆయన స్పష్టం చేశారు.శిక్షణ కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక, ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ పథకాలు, అలాగే సర్పంచులకు 2018 పంచాయతీ రాజ్ చట్టంపై , మున్సిపల్ కౌన్సిలర్లు మరియు చైర్మన్‌లకు 2019 మున్సిపల్ చట్టం పై, అదే విధంగా వారి విధులు, బాధ్యతలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, ఈ నెల 12వ తేదీన ప్రజాప్రతినిధులకు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమానికి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సిఎస్‌కు వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి అడిషనల్ కలెక్టర్ పాండు, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, సీపీఓ బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగను అందరూ ఐక్యతతో సేవభావంతో జరుపు కోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అని పేర్కొన్నారు అందరూ కులమత బేధం లేకుండా భారతీయ పౌరుల్లాగా కలిసిమెలిసి ఉండాలని ప్రజల మధ్య ఐక్యత పరస్పర గౌరవం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి కట్టుబడి ఉందని ప్రజా ప్రభుత్వంలో మైనార్టీల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకోవచ్చామని వారి సంక్షేమమే మా యొక్క లక్ష్యమని వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడు కృషి చేస్తుందని తెలియజేశారు ఇఫ్తార్ విందు ను విజయవంతం చేసిన అధికారులకు సిబ్బందికి మరియు ముస్లిం సోదరులకు కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేశారు అంతేకాకుండా ముస్లిం సోదరులకు సోదరీమణులకు ప్రభుత్వం తరఫున వస్త్రాలను అందించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దండిలక్ష్మి వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ కౌన్సిలర్లు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ దరఖాస్తులు పరిశీలించాలి

(మొదటి పేజీ తరువాయి..)



శంకరంపేట (ఆర్) మండల కేంద్రంలో ఉన్న అంగడి కేంద్రాన్ని, తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టిక ఆహారాన్ని అందించాలని,ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను శాశ్వితంగా పరిచిలించి పరిష్కరించాలన్నారు.ఎన్నికల సామాగ్రి, తహసిల్దార్ కార్యాలయాల్లో పెండింగ్లో ఉన్న వివిధ ధ్రువపత్రాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్.... తదితరులు పాల్గొన్నారు.

# చెట్టును ఢీకొన్న కారు........

## ఒకరు మృతి,ఇద్దరికి గాయాలు....

**చేగుంట :మేజర్ న్యూస్::--** వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టగా ఒకరు మృతి చెందగా ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషాదకర సంఘటన చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని మాసాయిపేట బంగారమ్మ దేవాలయం వద్ద 44వ జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం జరిగింది. చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా రామారెడ్డి మాజీ జెడ్పిటిసి మోహన్ రెడ్డి, రామారెడ్డి మండలం అన్నారం గ్రామానికి చెందిన రగోతం రెడ్డి, అదే మండలం మద్దికుంట కు చెందిన తిరుపతిలతో కలిసి హైదరాబాదు నుండి కామారెడ్డి కి బయలుదేరారు. ఈ క్రమంలో మండల కేంద్రమైన మాసాయిపేట గ్రామ పరిధిలో 44వ జాతీయ రహదారిపై గల బంగారమ్మ దేవాలయం వద్దకు రాగానే వేగం అదుపుగాక రోడ్డు కింది వైపు గల చెట్టుకు ఢీ కొట్టింది. దాంతో అందులో ప్రయాణిస్తున్న మోహన్ రెడ్డి(58) కారులో ఇరుక్కుని అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన రఘుతం రెడ్డి, తిరుపతి లను చికిత్స నిమిత్తం ఆసుపత్రి కి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# రైతులకు తెల్ల కుసుమ, శనగ విత్తనాల పంపిణీ



**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్ పథకంలో భాగంగా మండలంలోని చాల్కి గ్రామంలో రైతులకు డెమో కింద మినికిట్స్ తెల్ల కుసుమ విత్తనాలు (ఐఎస్ఎఫ్ 764 రకం), జాతీయ ఆహార భద్రత పథకం కింద శనగ (ఎన్బీఈజీ 47 అనే హైబ్రిడ్ రకం) విత్తనాలను సబ్సిడీపై రైతులకు మంగళవారం వ్యవసాయ అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా ఏవోఅభినాష్ వర్మ మాట్లాడుతూ నూనె దినుసుల పంటలు, పప్పు దినుసుల పంటల విస్తీర్ణం పెంచడానికి తెల్ల కుసుమలు శనగలు విత్తనాలు సబ్సిడీలో ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకు సమగ్ర పోషక యాజమాన్యం ఎరువులు యాజమాన్యం నీటి యాజమాన్యం, వేపనూనె, మల్టీ కే వంటి యాజమాన్య పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు. అనంతరం శాస్త్రవేత్త విజయలక్ష్మి మాట్లాడుతూ ఐఎస్ ఎఫ్ 764 రకం అధిక దిగుబడించే రకం ఎండు తెగుల్ని తట్టుకునే రకం నల్లపేను ను కూడా కొంత మేర తట్టుకుంటుందన్నారు. ఇది నల్ల రేగడి నేలలకు అనువైన రకం అని వివరించారు. అలాగే ఈ శనగ యన్ ఈ బి జి 47 రకం ఎండు తెగులు తట్టుకొని లేబర్ తోనే కాకుండా హార్వెస్టర్ తో కూడా పంట కోత అనువైన రకమన్నారు. రైతులందరూ సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని కోరారు. ఈ సందర్భంగా చాల్కి గ్రామ సర్పంచ్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు వాణిజ్య పంటలే కాకుండా పప్పు దినుసు పంటలు నూనె దినుసుల పంటలు సాగు చేసి పంటల మార్పిడి పాటించాలని కోరారు. అనంతరం శనగ తెల్ల కుసుమ సాగు చేసిన రైతు రాజప్ప మాట్లాడుతూ పంట మొదటి దశలోనే నీం ఆయిల్ స్ప్రే చేసి పురుగుల తాకిడిని మొదటి దశలోనే కంట్రోల్ చేయటం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు సాయికిరణ్ రెడ్డి, నాగేష్, రైతులు రాజేష్, మునుపటేల్ , చంద్రశేఖర్, రియాజ్, అంజన్న,దత్తు, అఖిల్, రమేష్, బాబు,ఇర్ఫాన్, ఓం రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై రివ్యూ సమావేశం

**ఏప్రిల్ 10 వ తేదీ లోపల హాస్టల్ లు, స్కూల్స్, కళాశాలలో అవసరమైన వసతుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు సమర్పించాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్ ప్రావీణ్య**

**ప్రభుత్వ విద్యా సంస్థల్లో వసతుల కల్పన కోసం 60 శాతం పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో పాటు 40 శాతం నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తీసుకువస్తామని తెలిపిన జగ్గారెడ్డి, నిర్మల కలెక్టర్ రివ్యూ సమావేశం లో పాల్గొన్న సిపిఒ, బిసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారులు, అన్ని జూనియర్ , డిగ్రీ కలశాల ప్రిన్సిపల్స్ .**

**సంగారెడ్డి మేజర్ న్యూస్**

మంగళవారం సంగారెడ్డి లోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ప్రావిణ్యతో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చేయాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. తారా ప్రభుత్వా డిగ్రీ కళాశాలలో మౌలిక వసతుల కల్పన కోసం రూపాయలు 50 లక్షలు కేటాయిస్తూ నిర్ణయం.మహిళా డిగ్రీ కళాశాలలో అదనంగా 10 తరగతి గదులు నిర్మించాలని ప్రతిపాదనలు బాలికల జూనియర్ కళాశాలలో రూ. 75 లక్షలతో ఆడిటోరియం, 10 తరగతి గదులు అందుబాటులోకి తెచ్చేలా మొదటి అంతస్తు నిర్మాణం చేపట్టాలని నిర్ణయంతాను కళాశాలలను సందర్శించినప్పుడు.. హాస్టల్ వసతి లేక చాలామంది అమ్మాయిలు చదువు మానేస్తున్నట్లు గుర్తించానన్న జగ్గారెడ్డి సంగారెడ్డి తో పాటు జహీరాబాద్ వికారాబాద్ నర్సాపూర్ పిట్లం తదితర ప్రాంతాల నుంచి అమ్మాయిలు సంగారెడ్డి వచ్చి చదువుకుంటున్నారని తెలిపిన జగ్గారెడ్డి ఇకపై హాస్టల్ వసతి లేదనే కారణంతో అడ్మిషన్లు తీసుకోలేని పరిస్థితి ఉండకూడదని, సంగారెడ్డి నియోజకవర్గంలోని అన్ని హాస్టల్లో తగినంత మంది విద్యార్థులకు సరిపడేలా వసతి కల్పించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించిన జగ్గారెడ్డి జూనియర్ కళాశాల, మరియు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలలో 500 మంది విద్యార్థినిలు ఉండేలా హాస్టల్ నిర్మించాలని నిర్ణయం బాయ్స్ జూనియర్ కళాశాలలో 12 మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్ నిర్మించాలని ప్రతిపాదనలు సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ స్కూల్స్, కాలేజీలు, హాస్టల్లో మున్సిపల్ సిబ్బందిచే శానిటేషన్ పనులు చేపట్టేలా చూడాలని నిర్ణయం అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని ప్రతిపాదనలు ఈ పనులకు సంబంధించిన ఎస్టిమేషన్లను ఏప్రిల్ 10లోగా తనకు సమర్పించాలని ఆదేశించిన కలెక్టర్ ప్రావీణ్య ఏప్రిల్ 10న మరోమారు సమావేశమై పనులు ప్రారంభించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్న కలెక్టర్ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి వేగవంతమవుతుందని స్పష్టం చేసిన జగ్గారెడ్డి, నిర్మల సమావేశం లో పాల్గొన్న కూన సంతోష్, మున్సిపల్ చైర్మన్ వనిత, వైస్ చైర్మన్ షఫీ, సదాశివపేట మున్సిపల్ చైర్మన్ మునిపల్లె సత్యనారాయణ, వైస్ చైర్మన్ చిరు, నియోజకవర్గ ఇంచార్జి ఆంజనేయులు, సిడిసి చైర్మెన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిద్రు ప్పా రఘు గౌడ్, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహ రెడ్డి, పార్టీ అధ్యక్షు లు జార్జ్, సిద్దన్న, బుచ్చి రాములు, మోతి, కంది సర్పంచ్ శ్రీరామ్ లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.మెదక్ పట్టణంలోని 26 వార్డు లో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమన్నీ చేపడుతున్నట్లు చెప్పారు. ప్రజలంతా పరిశుభ్రత పాటించాలని, పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. అనంతరం ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి , వైస్ చైర్మన్ దొంతి నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సదాశివపేట నుండి కొండగట్టుకు పాదయాత్ర

**సదాశివపేట మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీ లో నెలకొన్న శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం నుండి నాగుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులు మంగళవారం కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా నాగుల విజయకుమార్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా భక్తులతో కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరడం జరుగుతుందని అన్నారు. కోరిన కోరికలు తీర్చే కొండగట్టు అంజన్న స్వామి ప్రజలందరినీ చల్లగా చూడాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ పాదయాత్రలో మంబిగారి ఆంజనేయులు, దూరజి నాగరాజ్, సిల్వరి అంబదాస్, మంబిగారి రమేష్, అల్లం శీను, చిన్న, నీరుడి శ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు



**అందోల్ మేజర్ న్యూస్ :**

అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని ఆందోల్ తహసిల్దార్ మధుకర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆందోల్ పెద్ద చెరువులో అక్రమ నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. చెరువులోని సర్వే నంబర్ 409 లో అక్రమ నిర్మాణంను ఆయన స్వయంగా తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు చేపడితే ఇంతటి వారికైనా ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

**సంగారెడ్డి మేజర్ న్యూస్**

సంగారెడ్డి విద్యుత్ కార్యాలయం వద్ద బీసీ సంఘం విద్యుత్ శాఖ మరియు బీసీ సంక్షేమ సంగం సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా విద్యుత్ శాఖ నాయకులు బాలకృష్ణ, ప్రభు ప్రశాంత్, సిద్దిరాజు సుధాకర్, సంజీవరావు రాజేశ్వర్ స్వామి,కళ్యాణి భాయి జ్ఞానేశ్వర్ మరియు జిల్లా నాయకులు మల్లికార్జున్ పాటిల్, గోకుల్ కృష్ణ, ప్రభు సంగమేశ్వర్ శ్రీనివాస్, మంగమ్మ తదితరులు సావిత్రిబాయి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం విద్యుత్ ఉద్యోగులు మరియు జిల్లా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా క్రీడోత్సవాలకు ఎమ్మెల్యే జిఎంఆర్ శ్రీకారం

## -- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మైత్రి మైదానంలో ప్రారంభం



**పటాన్ చెరు, మేజర్ న్యూస్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన మహిళా క్రీడోత్సవాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రెండు రోజులపాటు నియోజకవర్గ స్థాయిలో మహిళా క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.అలాగే మార్చి 12వ తేదీన పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో వేలాది మంది మహిళలతో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడల్లో పాల్గొంటున్న మహిళలకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్,మండల విద్యాశాఖ అధికారులు నాగేశ్వరరావు, రాములు,సుధాకర్,సీఐ వినాయక్ రెడ్డి,ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్,వ్యాయామ ఉపాధ్యాయులు,మహిళా క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నుకోబడిన రాష్ట్ర, జిల్లా సంఘ నాయకులకు ఘన సన్మానం



**రాయికోడ్, మేజర్ న్యూస్**

తెలంగాణ ఎరుకల రాష్ట్ర సంఘం ఆదేశాల అనుసారం సంగారెడ్డి జిల్లా ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల జిల్లాలో నూతనంగా ఎన్నుకోబడిన ఎరుకల కౌన్సిలర్లకు, సర్పంచులకు, వార్డ్ మెంబర్లకు సంగారెడ్డి జిల్లా బైపాస్ లో ఉన్న ఆయోగ భవనంలో జిల్లా సమావేశం ఏర్పాటు చేసి, ఎరుకల ప్రజా ప్రతినిధులైన కౌన్సిలర్ కిషన్ అన్నారం, కౌన్సిలర్ నర్సింలు సదాశివపేట్, కౌన్సిలర్ శ్రీకాంత్ కొహీర్ , మరియు సర్పంచ్ , వార్డ్ మెంబర్లకు సంఘ సభ్యులు ఘనంగా సన్మానిం చడం జరిగింది.ఈ కార్యక్రమం అనంతరం తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుతాడి రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండ్లాపురం గోపాల్, రాష్ట్ర సలహాదారులు కెంపుల రాజు ఆధ్వర్యంలో నిమ్మల కిష్టయ్య గారిని తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మరియు జిల్లా ఇన్చార్జిగా ఎన్నుకొని ప్రశంస పత్రం అందజేయడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర కార్యదర్శిగా కెంపుల తుల్జారాం గారిని , జిల్లా ఉపాధ్యక్షులుగా రాములు గారిని, జిల్లా ఎరుకల యూత్ ప్రధాన కార్యదర్శిగా జగన్ గారిని ఎన్నుకోవడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సారోళ్ల యాదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ, విట్టల్, రాములు ,జిల్లా కోశాధికారి మహేష్, రాష్ట్ర ఎరుకల యూత్ అధ్యక్షులు కుతాడి విశ్వనాథ్, జిల్లా ఎరుకల యూత్ అధ్యక్షులు సంతోష్ ,కుల పెద్దలు రిటైర్డ్ ఎస్సై అంజన్న, పోషన్న , మానయ్య, ప్రవీణ్ , బక్కన్న, శివన్న, నరేందర్,ఎరుకల కులస్తులు, యువకులు, బంధు మిత్రులు పాల్గొని, నూతనంగా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులకు, నూతనంగా ఎన్నుకోబడిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# నేడు కేసీఆర్ నగర్‌లో హరీశ్ రావు పర్యటన

**రామచంద్రపురం, మేజర్ న్యూస్**



మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు నేడు తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేసీఆర్ నగర్ లో పర్యటించనున్నారు. తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లేపల్లి సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి, అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి ఆయన హాజరవుతారని సోమిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సాయంత్రం నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో కూడా హరీశ్ రావు పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, పటాన్ చెరు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డితో పాటు పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొననున్నారని సోమిరెడ్డి తెలిపారు.

# సర్పంచ్ అనంత్ రెడ్డి 1,50,000 సొంత నిధులతో బోర్

**కొండాపూర్ మెజర్ న్యూస్**

గుంతపల్లి గ్రామంలో మహిళా సమైక్య భవనాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని లక్ష్యంగా సర్పంచ్ అనంత్ రెడ్డి ముందడుగు వేశారు. తన సొంత నిధులతో రూ.1.50 లక్షల వ్యయంతో బోర్ వేయించి మోటార్ ఫిట్టింగ్ చేయించి నీటి సౌకర్యం కల్పించారు. భవన నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేలా ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. మహిళల అభివృద్ధి గ్రామ అభివృద్ధి కోసం అన్ని సౌకర్యాలతో సమైక్య భవనాలను నిర్మించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, డ్వాక్రా మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉల్లాస్ నవభారత్ సాక్షరత కార్యక్రమం



**కంది మేజర్ న్యూస్**

సామాజిక చైతన్య కేంద్రాలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఉల్లాస్ నవ భారత్ సాక్షరత కార్యక్రమం మంగళవారం కంది మండలం కేంద్రంలోని లక్ష్మీ నగర్ తండాలో 13వ వార్డు మెంబర్ గౌస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వయోజన విద్యాశాఖ, ఎస్సీఈఆర్టీ సంయుక్త సారథ్యంలో స్వయం సహాయక బృందాలకు చదువు నేర్పించడమే లక్ష్యంగా పనిచేస్తూ మెరుగైన ఫలితాలు రాబట్టారు. క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వం తరఫున ఢిల్లీ నుండి మహిళా ప్రతినిధులు హాజరయ్యారు. స్వయం సహాయక బృందాలలోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని వారు తెలిపారు. వార్డ్ మెంబర్ గౌస్ మాట్లాడుతూ ఆడపిల్లలు బాల్య వివాహాలు చేసుకోవద్దని, ఉన్నత చదువులు చదివి సమాజంలో ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ యూనివర్సిటీ నుండి జ్యోతి శర్మ గారు, చీజజు= నుండీ ఆల్క యోగి , డైనా థామస్ , రిటైర్డ్ డైరెక్టర్ నాగ లక్ష్మి ఈ ప్రోగ్రామ్ ను అడల్ట్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి అడిషనల్ డైరెక్టర్ భాస్కర్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి, వెంకటేశ్వశ్వరరావు, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ బి. శిరీష దేవి,ఏపీఎం వెంకట్, కంది మండల ఏపీఎం శివలక్ష్మి, శైలజ,కంది మండల ఎంఈఓ జోగన్న, స్థానిక నాయకులు సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి: పశు వైద్యాధికారి డాక్టర్ పాండియన్

**రాయికోడ్ , మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ తో పాటు వివిధ గ్రామాలలో మంగళవారం నుండి వచ్చేనెల (ఏప్రిల్) 9వ తేదీ వరకు పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు పశువైద్యాధికారి పాండియన్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులందరు తమ పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా తప్పకుండా టీకాలు వేయించాలని సూచించారు,అలాగే మంగళవారం రాయికోడ్, కోడూర్ గ్రామాలలోని 96 ఆవులు,బర్రెలకు టీకాలు వేసినట్లు తెలిపారు.

# శ్రీరామనవమి వేడుకలకు మాద్రి పృథ్వీరాజ్ విరాళం

## రూ.1,51,000 ఆలయ నిర్వాహకులకు అందజేత



**పటాన్ చెరు, మేజర్ న్యూస్**

పటాన్ చెరు పట్టణంలో నిర్వహించనున్న శ్రీరామనవమి వేడుకల కోసం బిఆర్ఎస్ నాయకుడు,ఎం.డి.ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ రూ.1,51,000 విరాళం అందజేశారు.పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల ఉగాది, శ్రీరామనవమి పండుగల తేదీల నిర్ణయానికి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరామనవమి వేడుకల నిర్వహణకు మాద్రి పృథ్వీరాజ్ రూ.1,51,000 విరాళం ప్రకటించి, ఆ మొత్తాన్ని రామాలయం నిర్వాహకులకు అందజేశారు.పట్టణంలో గత 45 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఆచార సంప్రదాయాలను తర్వాతి తరం నాయకులతో కలిసి కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

# నేతాజీ నగర్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

## ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసినా మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్

**పటాన్ చెరు, మేజర్ న్యూస్**



పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు ఐక్యతకు ప్రతీకలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని బండల్‌గూడ నేతాజీనగర్ ఖాజా గారిబే నవాజ్ మసీద్ నందు మంగళవారం సాయంత్రం మాజీ ఎంపీపీ నాలకంటి యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈనెల 13వ తేదీన పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి ఇఫ్తార్ విందును విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి,నాగ మల్లేష్ యాదవ్,చంద్రశేఖర్,జబ్బర్, షాబుద్దీన్,అక్రమ్,యాసిన్, సోహియల్, గోరి,పద్మ,మేరీ, తదితరులు పాల్గొన్నారు.

# విలువైన పార్క్ స్థలాల ఆక్రమణ పై అధికారుల కోరడా

## నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన

## 81,84 సర్వే నంబర్లలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత



దినపత్రిక సూర్య లో ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది. మంగళవారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి. ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ ఏసిపి పవన్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది అక్రమంగా నిర్మించిన కట్టడం రోడ్డు నిర్మాణాలను జెసిబి తో కూల్చివేతలు చేశారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ... ప్రభుత్వ స్థలాల కబ్జాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అట్టి వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. సర్వే నంబర్ 284, 81,84, 85లోనీ విలువైన ఎంక్రిచ్ పార్క్ స్థలాల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటామన్నారు. భవిష్యత్తులో ఆక్రమణలకు పాల్పడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ సిబ్బంది నవీన్ కుమార్, గ్రేటర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**జిన్నారం మేజర్ న్యూస్:** బొల్లారం డివిజన్ పరిధిలో ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ పార్కులో నాలా స్థలాలను కాపాడాలని నేటి

# మాస్టర్ షటిల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో......

# చైర్మన్, వైస్ చైర్మన్ లకు సన్మానం



**అందోల్ మేజర్ న్యూస్ :**

జోగిపేట మాస్టర్ షటిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఆందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ కృష్ణ రెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల చిట్టి బాబు లకు ఘనంగా సన్మానించారు. స్థానిక షటిల్ కోర్ట్ ఆవరణలో వారికి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షటిల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సత్యప్రకాష్, ఎస్. సురేందర్ గౌడ్,మాజీ కౌన్సిలర్ కొరబోయిన నాగరాజు, షటిల్ అసోసియేషన్ నాయకులు హరినారాయణ వర్మ, జంగిటి అనిల్, సంతోష్ రాజు, ఆకుల వెంకటేశం,నర్సింలు, మహేందర్, రమాకాంత్, ప్రభు, రఘు, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవాలయ 11వ వార్షికోత్సవం



**రామచంద్రాపురం మేజర్ న్యూస్**

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్ కాలనీలో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఏకాదశ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు, ఆంజనేయ స్వామి హోమం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు ఆంజనేయ స్వామి హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే రామచంద్రాపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ కూడా హాజరై ప్రత్యేక పూజలు, అర్చనలు మరియు హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్ ఆలయానికి విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆదర్శ్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ నరసింహారెడ్డి, చైర్మన్ విక్రమ్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, వెంకటస్వామి, రాజేశం, కృష్ణమూర్తి, వి.ఆర్.ఎల్.ఎన్ మూర్తి, అశోక్ సింగ్, శ్రీలత, కమిటీ సభ్యులు, భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# ముంగి సర్పంచ్‌కు అరుదైన గౌరవం

**నేడు ఢిల్లీకి వెళ్లనున్న సర్పంచ్ అరుణ శ్రీనివాస్ రెడ్డి**

**అంతర్జాతీయ మహిళా దినోత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానం**

**హర్షం వ్యక్తం చేస్తున్న ముంగి గ్రామస్తులు**

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**



సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం ముంగి గ్రామ సర్పంచ్ అరుణ శ్రీనివాస్ రెడ్డి అరుదైన గౌరవం దక్కినట్లైంది. ఈ సందర్భంగా ఈనెల 11న (బుధవారం) దేశ రాజధాని ఢిల్లీ లో జరిగే అంతర్జాయతీ మహిళా దినోత్సవ వేడుకలకు హాజరు కావాలని ఆహ్వానం వచ్చినట్లు ఆమె తెలిపారు. ఢిల్లీ స్థాయి లో ముంగి గ్రామం వెళ్లిందంటే ఆ గొప్ప తనం గ్రామ సర్పంచ్ దేనని గ్రామస్తులు హర్షం వ్యక్త చేస్తున్నారు. ముఖ్యంగా ఢిల్లీలో నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవాల్లో సంగారెడ్డి జిల్లా నుంచే తాను పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని సర్పంచ్అరుణ చెప్పారు.

# ఘనంగా సావిత్రి భాయి పూలే వర్ధంతి

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**

సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం మంగళవారం కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి సావిత్రి భాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వై.నరోత్తం మాట్లాడుతూ ఆడబిడ్డల చదువుకోసం, వారి అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడిన గొప్ప చైతన్య మూర్తి, సామాజిక ఉద్యమకారిణి సావిత్రి భాయి పూలేను స్ఫూర్తిగా తీసుకొన వారి అడుగు జాడల్లో నడువాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు స్వామి దాస్, రాచన్న, శివ కుమార్, యస్.గోపాల్, జి.మల్లేశం, భూమ్ రెడ్డి, యస్.వెంకట్, చెంగల్ జైపాల్, సంగన్న, యం.జైపాల్, శ్రీనివాస్, మేఘనాథ్, లాజర్ తదితరులు పాల్గొన్నారు.



# నాగులపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ,(స్వయం పరిపాలన దినోత్సవం)



**వట్పల్లి ,సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలంలోని నాగులపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో 10 03 26 నాడు, విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. తోటి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ,ఉపాధ్యాయ వృత్తిలోని సాధకబాధకాలను తెలుసుకున్నారు. జీవితంలో ఎవరు ఏ వృత్తిలో కొనసాగుతారో తెలియదు కానీ ,ఒకరోజు టీచరుగా మారిన విషయం జీవితంలో మరువలేనిది. బోధనలో చక్కని ప్రతిభ కనబరిచిన వారికి, ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందించినారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు, ఉపాధ్యాయ బృందము, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ మౌలిక వసతులకు ఊతం..

## సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు రూ.3.2 కోట్లు మంజూరు..
## నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి...

**దుబ్బాక మేజర్ న్యూస్...**

దుబ్బాక నియోజక వర్గంలో ని పలు గ్రామాలలో అధ్వానంగా మారిన రోడ్లు మురికి కాలువల సమస్యలను పరిష్కరించేందుకు రూపాయలు 3.2 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. స్వచ్ఛ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం మరొక కీలక నిర్ణయం తీసుకుందని. దుబ్బాక నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అధ్వానంగా మారిన రోడ్లు మురికి కాల్వల సమస్యలను పరిష్కరించేందుకు రూ.3.2 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని. ఈ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులను చేపట్టనున్నారు. పనులు ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) కింద నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ హైమావతి సంబంధిత అధికారులకు పరిపాలన అనుమతులు జారీ చేసి పనులను త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించారు. గ్రామాల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రహదారులు డ్రైనేజీ సమస్యలు పరిష్కారమవుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో వర్షాకాలంలో రహదారులు బురదమయంగా మారడం మురికి నీరు నిల్వ ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్తగా నిర్మించనున్న సీసీ రహదారులు డ్రైనేజీలతో గ్రామాల్లో రాకపోకలు సులభతరం కావడంతో పాటు పారిశుద్ధ్యం మెరుగుపడనుందన్నారు. దుబ్బాక మండలంలోని చీకోడు రఘోత్తంపల్లి వెంకటగిరితండా ఆరేపల్లి పోతారం గ్రామాలకు రూ.10 లక్షల చొప్పున, మిరుదొడ్డి మండలం లక్ష్మీనగర్ కాసులబాద్ గ్రామాలకు రూ. 10 లక్షలు చొప్పున భూంపల్లి-అక్బర్పేట మండలం బేగంపేట గ్రామానికి రూ.10 లక్షలు దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లి మాచిన్ పల్లి గ్రామాలకు 15 లక్షల చొప్పున తిర్మలాపూర్ శేరిపల్లి బందారం గ్రామాలకు రూ.10 లక్షల చొప్పున కోనాపూర్ మల్లేశంపల్లి అప్పాయిపల్లి చెట్లనర్సంపల్లి సూరంపల్లి పోసాన్ పల్లి గ్రామాలకు రూ.5 లక్షల చొప్పున తొగుట మండలంలోని తుక్కాపూర్ కాన్గల్ రాంపూర్ తొగుట లింగాపూర్ ఎల్లారెడ్డిపేట్ లింగంపేట్ గ్రామాలకు రూ.10 లక్షల చొప్పున వరదరాజుపల్లి మాసాన్ పల్లి చందాపూర్ గ్రామాలకు రూ.5 లక్షల చొప్పున రాయపోల్ మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామానికి రూ. 15 లక్షలు రామారం తిమ్మక్ పల్లి లింగారెడ్డిపల్లి గ్రామాలకు 10 లక్షల చొప్పున సయ్యద్ నగర్ ముంగీస్ పల్లి గొల్లపల్లి వీరారెడ్డిపల్లి గ్రామాలకు రూ.5 లక్షల నిధులు మంజూరయ్యాయి. కాగా నిధులు మంజూరు చేయించిన దుబ్బాక నియోజకవర్గ ఇంఛార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.



# దెబ్బతిన్న లోలెవల్ బ్రిడ్జి ని పరిశీలించిన పీఆర్ డీఈఈ

## సూర్య కథనానికి స్పందన..

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**



ఆదమరిస్తే అంతే సంగతి, ఆ దారిలో వెళ్లేందుకు జంకుతున్న జనం పేరుతో 2 రోజుల క్రితం నారాయణరావుపేట మండల కేంద్రం నుండి గుర్రాలగొంది గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న లోవ లెవెల్ బ్రిడ్జి రెండుగా చీలిపోయి ఓపక్క కిందికి వంగిపోయిన స్థితి పై సూర్య దినపత్రికలో కథనం వచ్చిన విషయం అందరికి తెలిసిందే, కాగా పత్రిక కథనం ద్వారా విషయం తెలుసుకున్న పంచాయితీ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆఫీసర్ వెంకటా చారి మంగళవారం బ్రిడ్జి ఘటనా స్థలికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. బ్రిడ్జి దెబ్బతినడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్న నేపథ్యంలో సమస్యను పై అధికారుల దృష్టి కి తీసుకెళ్లి, బ్రిడ్జి మరమ్మత్తుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు ఆయన తెలిపారు. త్వరలోనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి సందర్భంగా.. సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన.. సి పి ఎం పార్టీనాయకులు..




**దుబ్బాక మేజర్ న్యూస్...**

సావిత్రిబాయి పూలే భారత దేశంలో మహిళ విద్యకు మార్గదర్శకురాలిగా నిలిచారని సిపిఎం పార్టీ దుబ్బాక మండల కార్యదర్శి సింగిరెడ్డి నవీన్ అన్నారు. ఈ సందర్భంగా సి పి ఎం పార్టీ దుబ్బాక మండల కార్యదర్శి సింగిరెడ్డి నవీన మాట్లాడుతూ మహిళలు చదువుకోకూడదని భావించిన కాలంలోనే ఆమె సమాజంలోని అణగారిన వర్గాల పిల్లలు బాలికల కోసం మొదటి పాఠశాలలను ప్రారంభించి విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టారని అన్నారు. మహిళల హక్కులు సమానత్వం సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాటం చేసిన గొప్ప సామాజిక సంఘ సంస్కర్తగా ఆమె నిలిచారని పేర్కొన్నారు. సమాజంలో అణచివేతకు గురైన వారికి విద్య ద్వారా వెలుగు చూపించిన మహానుభావురాలిగా సావిత్రిబాయి పూలేను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. కాని దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతోన్మాద మనువాద సిద్ధాంతంతో మహిళలను అణచివేసే ధోరణితో వివక్షతో పని చేస్తుందని విమర్శించారు. గత పది సంవత్సరాల కాలంలో దేశంలో మహిళలపై రోజురోజుకు అగాయిత్యాలు పెరుగుతున్నాయని హత్యలు అత్యాచారాలు చేసిన నిందితులకు సన్మానాలు చేస్తూ మహిళా వ్యతిరేక విధానంతో బిజెపి పనిచేస్తుందని విమర్శించారు. మహిళలను అత్యాచారం చేసి అతి కిరాతకంగా చంపిన దుర్మార్గులకు జీవితకాల శిక్ష పడితే మధ్యంతరంగా జైలు నుంచి విడుదలైన రేపిస్టులను సన్మానించిన దుర్మార్గమైన చరిత్ర ఉందని విమర్శించారు. రేపిస్టులైన బాబాలకు పెరోల్ పైన అనేక సందర్భాల్లో బెయిల్ మంజూరు చేస్తూ మేధావులైన వాళ్లను జైల్లో నిర్బంధించిన దుర్మార్గమైన సంస్కృతి ఈ బీజేపీ కేంద్ర ప్రభుత్వంలో పెరిగిందని మండిపడ్డారు. చట్టసభలలో కూడా మహిళలకు తగినంత స్థానం కల్పించకుండా పురుషాధిక్య మనువాద సిద్ధాంతంతో పనిచేస్తున్నారని విమర్శించారు. మహిళలకు విద్యను కూడా దూరం చేయాలనే కుట్రలు చేస్తుందని విమర్శించారు. సావిత్రిబాయి పూలే ఆశయాలతో మహిళలు బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ తమ తమ హక్కుల కోసం ఈ కేంద్ర బిజెపి ప్రభుత్వ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా మరో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ నాయకులు లక్ష్మీనరసయ్య సాజిద్ తదితరులు పాల్గొని ఆమె సేవలను స్మరించుకున్నారు.

# పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి



**మర్కుక్ మేజర్ న్యూస్:**

మండల కేంద్రమైన మర్కుక్ లో మంగళవారం ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని మార్కుక్ గ్రామ సర్పంచ్ శ్రీమతి రాణి మల్లేష్ ప్రారభించారు. మార్చ్ 10 వ తేదీ నుండి ఏప్రిల్ 9 వ తేదీ వరకు నెల రోజుల పాటు మండలంలోని అన్ని గ్రామాలలో పశువులకు ఉచితముగా టీకాలు పశువైద్య సిబ్బంది ఉచితముగా టీకాలు వేస్తారని మార్కుక్ మండల పశు వైద్య అధికారి డా. శిరీష తెలిపారు. ఈ అవకాశాన్ని మండలం లోని పాడి రైతులు సద్వినియోగం చేసుకొని, తమ పశువులకు టీకాలు వేయించు కోవాలని పాడి రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవ రెడ్డి, సతీష్ గౌడ్, రవి, తీగుల్ల కనకయ్య, గద్దల రాజు, నాగరాజు, శతంగారి రవి, భాస్కర్, కృష్ణ, గోపాలమిత్ర సభ్యులు రవీందర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి.....



**మద్దూర్/మేజర్ న్యూస్....**

పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని మండలంలోని కూటిగల్ గ్రామ సర్పంచ్ దాసారం బాలకృష్ణ అన్నారు. మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలో పరిసరాల పరిశుభ్రత మురికి కాలువల శుభ్రం తదితర పనులపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా గ్రామ సర్పంచ్ దాసారం బాలకృష్ణ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలో రోడ్లను శుబ్రం చేయడం, పేరుకుపోయిన చెత్తను తొలగించడం, డ్రైనేజీల్లో మురికి కాలువలలో బ్లీచింగ్ చల్లించడం జరిగిందని అన్నారు. స్వచ్ఛత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అనిత, ఉప సర్పంచ్ గొల్లపల్లి వేణుగోపాల్ గౌడ్, సిరిమల్ల సతీష్, బండి కృష్ణ గౌడ్, ఆశ వర్కర్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్ ఓ సి చెక్కును అందజేసిన...
# నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి...

**దుబ్బాక మేజర్ న్యూస్..**



పేద ప్రజలను ఆదుకోవడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇటీవల దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట గ్రామానికి చెందిన యాదగిరి అని యువకుడికి మంజూరైన 75 వేల రూపాయల ఎల్ ఓ సి చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుంటుందని తెలియజేశారు. పేద కుటుంబాలకు అవసరమైతే ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు ప్రజలకు అవసరమైన సమయంలో తమ వంతు సహాయం అందించడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్ బ్యాంక్ టెంట్ హౌస్ ఏర్పాటుకు నిర్ణయం..

**బొప్పాపూర్ గ్రామంలో డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులతో సర్పంచ్ సమావేశం....**

**స్టీల్ బ్యాంక్ టెంట్ హౌస్ నిర్వాహనకు మహిళా సంఘాలకు పూర్తి భాద్యత...**

**బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ మాధవనేని బాను ప్రసాద్..**



**దుబ్బాక మేజర్ న్యూస్...**

గ్రామ మహిళల ఆర్థిక అభివృద్ధి తమ ధ్యేయమని గ్రామ సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మహిళా సంఘాల సమస్యలు అవసరాలు తెలుసుకున్నారు.గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై విస్తృత చర్చ చేశారు.ఎన్నికల హామీ మేరకు డ్వాక్రా భవనం ఎస్ హెచ్చు జి భవనం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు.గ్రామ మహిళల ఆర్థికాభివృద్ధి కోసం కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున బొప్పాపూర్ గ్రామంలోని డ్వాక్రా మహిళా సంఘాల ఎస్ హెచ్చు జి సభ్యులతో సమావేశం నిర్వహించబడిందన్నారు. ఈ సమావేశంలో మహిళా సంఘాల సభ్యులతో సర్పంచ్ ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు ఇబ్బందులు అవసరాలను అడిగి తెలుసుకున్నారు.మహిళలు తమకు ఎదురవుతున్న పలు సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. వాటిని శ్రద్ధగా విన్న సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.సమావేశంలో బొప్పాపూర్ గ్రామంలో ప్రస్తుతం జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై కూడా చర్చ జరిగిందని తెలిపారు.ముఖ్యంగా ఎన్నికల సమయంలో మహిళా సంఘాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రస్తుతం డ్వాక్రా భవనం స్వయం సహాయక సంఘాల ఎస్ హెచ్చు జి భవనం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని సర్పంచ్ తెలిపారు. ఈ భవనాలు పూర్తయిన తర్వాత మహిళా సంఘాలకు సమావేశాలు నిర్వహించుకోవడానికి కార్యక్రమాలు చేపట్టడానికి మరింత సౌకర్యం కలుగుతుందని చెప్పారు.అదేవిధంగా గ్రామ మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో జరిగే వివాహాలు శుభకార్యాలు ఇతర కార్యక్రమాల కోసం అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండే విధంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ టెంట్ హౌస్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.ఈ స్టీల్ బ్యాంక్ ద్వారా గ్రామ ప్రజలకు తక్కువ ఖర్చుతో స్టీల్ పాత్రలు అందుబాటులోకి వస్తాయన్నారు. టెంట్ హౌస్ ఏర్పాటు చేయడం వల్ల గ్రామంలో జరిగే కార్యక్రమాలకు అవసరమైన టెంట్ సామాగ్రి సులభంగా లభిస్తుందని తెలిపారు. దీని ద్వారా మహిళా సంఘాలకు ఆదాయం కూడా లభించి వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని ఆయన తెలిపారు.గ్రామంలో మహిళలు ఆర్థికంగా బలపడటం గ్రామ అభివృద్ధికి ఎంతో ముఖ్యమని సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ పేర్కొన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేయడానికి గ్రామపంచాయతీ తరపున ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో బొప్పాపూర్ గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు ఉపసర్పంచి వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. అంతరం మహనీయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మహిళలకు శాలువాలతో సన్మానం చేశారు.

# మహిళలు రాజకీయాల్లో రాణించాలి.

**మహిళలు అనుకుంటే సాధించలేనిది లేదని...**

**మహిళ కార్మికులకు సన్మానం చేసిన 17 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంచర్ల శివకుమార్...**



**దుబ్బాక మేజర్ న్యూస్..**

మహనీయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి పురస్కరించుకొని దుబ్బాకలో మహిళా కార్మికులకు శాలువాలతో సన్మానం చేసిన కంచర్ల శివకుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మహిళలు వంటింటికే పరిమితం కాకుండా రాజకీయాల్లో రాణించాలని మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. దుబ్బాక మున్సిపల్ 17 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంచర్ల శివకుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం రోజున. 17వ వార్డులో శానిటేషన్ పనులు చేస్తున్న కార్మికులను శాలువాలతో కంచర్ల శివకుమార్ సన్మానించారు.ఈ సందర్భంగా 17 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంచర్ల శివకుమార్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు వార్డులను శుభ్రం గా ఉంచడం వారికి అభినందనలు తెలియజేసిన కంచర్ల శివకుమార్.ప్రపంచంలో మహిళలు అనుకుంటే సాధించలేని ఏదీ లేదు ఇంట్లోనే కాదు ప్రజల సేవ చేసే కార్యక్రమం కూడా మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా సంతోషకరం అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. సమాజంలో ఆడపిల్లల చదువుల కోసం అహర్నిశలు శ్రమించిన సంఘసంస్కర్త రచయిత్రి సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో మహిళలు నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డులోని మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుక..

**దుబ్బాక మేజర్ న్యూస్...**

సమాజములో ఆడపిల్లల చదువులకోసమహర్నిశలు శ్రమించిన సంఘసంస్కర్త రచయిత్రి సావిత్రిబాయి పూలే అని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.మంగళవారం రోజున మహనీయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహనీయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా భూంపల్లి గ్రామంలో ఆవిడ విగ్రహానికి పూలమాలను వేసి ఘన నివాళులర్పించిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.సమాజంలో ఆడపిల్లల చదువుల కోసం అహర్నిశలు శ్రమించిన సంఘసంస్కర్త రచయిత్రి సావిత్రిబాయి పూలే అని అన్నారు.ప్రతి ఒక్కరూ మహనీయుల ఆశయ సాధనకై కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమములో చైర్మన్ వెంకటయ్య తో పాటు సర్పంచ్ జనారెడ్డి,ఉపసర్పంచ్ బాల్శెట్టి అనూష నందం వార్డు సభ్యులు పర్స ప్రవీణ్ బక్కి శ్రీకాంత్ కొండల్ మద్దుల మాధురి లక్ష్మీ నర్సవ్వ నాయకులు బోయ శ్రీనివాస్ పూలే కమిటీ అధ్యక్షులు రాజు మాజీ ఎంపిటిసి అబ్బులు ఉమా రాణి బాలగౌడ్ నవ్య నరేష్ పుణ్యమైన కృష్ణ హరి రాచమల్లు రమేష్ పంజా ప్రశాంత్ కృష్ణహరి నారాయణ యాదగిరి దుబ్బయ్య లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ ల పంపిణీ......

**మద్దూర్/మేజర్ న్యూస్....**



మద్దూరు మండలంలోని నర్సాయపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గ్రామ సర్పంచ్ శనిగారం సత్యనారాయణ పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు మంగళవారం పాఠశాలల విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని అన్నారు. కష్టపడి చదివితే ఫలితం ఖచ్చితంగా వస్తుందని విద్యార్థినీ విద్యార్థులు బాగా చదివి జిల్లా మండల స్థాయిలో రాణించాలన్నారు. పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రథమ స్థానం విద్యార్థికి 5555 రూపాయల నగదు బహుమతి, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థికి 2555 రూపాయల నగదు బహుమతి అందించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థుల ఉన్నత చదువుల కోసం తమ వంతు సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని సూచించారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించి పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న గ్రామ సర్పంచ్ సత్యనారాయణ కి పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంతెన భరత్ రెడ్డి, వార్డు సభ్యులు రాగుల బాల్ నర్సయ్య, ప్రధానోపాధ్యాయులు సుంకరి రాజేశం, ఉపాధ్యాయులు ఆంజనేయులు, నరసింహులు, రత్నమాల, సుభాషిని, రజనీకాంత్, యూత్ సభ్యులు రామకృష్ణ, శశిధర్ రెడ్డి, పాండు, కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



మద్దూర్ మండలంలోని సలకాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ గడిపే మౌనిక అనిల్ కుమార్ మంగళవారం సిసి రోడ్డు నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో ఈ జి ఎస్ ద్వారా మంజూరైన 15 లక్షల నిధులతో గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. గ్రామస్తులందరి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శెట్టే ఐలయ్య, మాజీ సర్పంచ్ వంగ భాస్కర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్, వార్డు సభ్యులు మౌనిక శ్రీకాంత్, రాజు, ప్రసాద్, నిర్మల బిక్షపతి, బాల్ రెడ్డి, సోనియా, చంద్రవ్వ, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు గూడ రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు బియ్య రమేష్, మాజీ వార్డు సభ్యులు గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పట్టణ మైనారిటీ అధ్యక్షులు అంజద్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

## ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు



**సంగారెడ్డి మేజర్ న్యూస్**

సంగారెడ్డి లో బిఆర్ఎస్ పట్టణ మైనార్టీ అధ్యక్షులు అంజద్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న మైనారిటీ సోదరుల కోసం ఇఫ్తార్ మరియు తమ్ (డిన్నర్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అతిథులు ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొని ఉపవాస దీక్షలను విరమించారు. అనంతరం ఏర్పాటు చేసిన తమ్ (డిన్నర్) కార్యక్రమంలో పాల్గొని మైనారిటీ సోదరులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం త్యాగం, సహనం, సేవా భావానికి ప్రతీక అని తెలిపారు. ఈ నెలలో ముస్లింలు ఉపవాస దీక్షలు పాటిస్తూ ప్రార్థనలు చేయడం ద్వారా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని కోరుకుంటారని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మత సామరస్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చని నాయకులు అన్నారు. ప్రజల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. బి.ఆర్.ఎస్ పాలనలో మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పట్నం మాణిక్యం, మామిళ్ల రాజేందర్, ఎంఏ ముఖిమ్, స్థానిక ప్రజాప్రతినిధులు, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు,ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉపవాస దీక్షలు పూర్తి చేసిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి అనంతరం తమ్ (డిన్నర్) అందించారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది.

## మాజీ మంత్రిని కలిసిన పైతర సాయికుమార్



**మునిపల్లి, మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ లు మాజీ మంత్రి హరీష్ రావును హైదరాబాద్ వారివాసంలో కలిశారు. అనంతరం మునిపల్లి మండలం ఇబ్రహీంపూర్ లో సర్వే నంబర్లు, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో వక్ఫ్ బోర్డ్ కు సంబంధం లేకున్న వక్ఫ్ బోర్డ్ భూములని చూపిస్తూ రైతులకు ఇబ్బంది పెడుతున్న విషయాన్ని హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వెంటనే సంబంధిత మంత్రి పోంగులేటి శ్రీనివాస్ రెడ్డితో జిల్లా కలెక్టర్ మాట్లాడి రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మీనాక్షి సాయికుమార్, మండల నాయకులు హైద్లాపురం బక్కన్న, ఇబ్రహీంపూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు మున్నూరు నాగన్న, నాయకులు సిరాజుద్దీన్, శేఖర్, పోయిని శ్రీశైలం, మున్నూరు అంజన్న, గొల్ల రాజు, బోయిని భరత్ గౌండ్ల అంజయ్య గౌడ్, గౌండ్ల యాదయ్య గౌడ్, మక్బూల్, ఖయ్యూం మున్నూరు దీపక్, గొల్ల ఓంకార్, గొల్ల మల్లేశం బోయిని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తయారు చేయాలి

### పురపాలక సంఘం చైర్ పర్సన్ దండి లక్ష్మి

**హుస్నాబాద్ మేజర్ న్యూస్:**

ఈరోజు హుస్నాబాద్ పట్టణంలో ప్రజా పాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘ చైర్పర్సన్ శ్రీమతి దండి లక్ష్మి మరియు కమిషనర్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో 14,16వ వార్డులలో చెత్తను తొలగించడం, స్టోన్ వాటర్ డ్రైన్ల వద్ద స్క్రీనింగ్ బార్ లను ఏర్పాటు చేయడం జరిగింది. చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పట్టణ పరిశు భ్రతను కాపాడాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడకూడదని, పట్టణాన్ని స్వచ్ఛ హుస్నాబాద్ పట్టణంగా తయారుచేయాలని తెలియజేయడం జరిగింది. స్టోమ్ వాటర్ డ్రైన్ల జీఏఏ సహాయంతో శుభ్రపరిచి స్క్రీనింగ్ బార్ లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ కౌన్సిలర్స్ , ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, మెప్మా రిసోర్స్ పర్సన్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మేజర్ న్యూస్, కొండపాక :**

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా కొండపాక మండలం విశ్వనాథపల్లి రవీంద్ర నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రవీంద్ర నగర్ కి చెందిన కోడెల నరసయ్య(58) అనే వ్యక్తి రోజు మాదిరిగానే మంగళవారం తెల్లవారుజామున బావి వద్దకు నడుచుకుంటూ వెళుతుండగా హైదరాబాద్ నుంచి సిద్దిపేట వైపు వేగంగా వెళుతున్న అశోక్ లీలాండ్ టీజీ 36 టీ 2033 వాహనం నరసయ్యను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అభివృద్ధి పనుల కోసం మంత్రి సీతక్కను కలిసిన ఆకునూర్ సర్పంచ్

**చేర్యాల /మేజర్ న్యూస్ ..**



చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామ సమస్యల పరిష్కారం కోసం ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను ప్రగతి భవన్లో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఆకునూరు గ్రామంలో సరైన సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,కమ్యూనిటీ హాల్స్, బీటీ రోడ్డు సౌకర్యం లేకపోవడంతో అన్ని రంగాల్లో గ్రామం వెనుకబాటుకు గురవుతోందని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయం పై సానుకూలంగా స్పందించిన మంత్రి, గ్రామ సమస్యల పరిష్కారానికి త్వరలోనే కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కడారి పల్లవి -భాస్కర్, ముదిరాజ్ సంఘం జిల్లా కార్యదర్శి బోయిని రాజు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్ తో పాటు తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వయం స్వపరిపాలన దినోత్సవం.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూరు మండలంలోని లద్నూర్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం స్వపరిపాలన దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. డీఈవో గా ఎస్ డి ఆరిఫ్, ఎంఈఓ గా ఎం భానుప్రియ, ప్రధానోపాధ్యాయులుగా జి సుష్మ వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా వరుణ్, పూర్వితేజ, మోక్షిత్, అక్షయ, లు ఉపాధ్యాయ పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే రవీందర్, ఉపాధ్యాయులు కే ప్రతాప్, కే ఉపేందర్, సిహెచ్ విష్ణుమూర్తి, ఆర్ రాజమల్లు, ఏ భాగ్య, తదితరులు పాల్గొన్నారు.




## తడి,పొడి చెత్త పై సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి.ప్రదీప్ కుమార్ అవగాహన

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం డివిజన్ పరిధిలో 99 రోజుల పట్టణ ప్రణాళికలో భాగంగా తడి, పొడి చెత్త సేకరించి వేరు చేసే పద్ధతులపై సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఇంటింటికి వెళ్లి మహిళలకు అవగాహన కల్పించారు. తడి పొడి చెత్తను వేరుచేసి ఇంటికి వచ్చే స్వచ్ఛ ఆటో సిబ్బందికి అందించాలని సూచించారు. సేకరించిన చెత్తను బహిరంగ ఖాళీ ప్రదేశాల్లో వేయవద్దన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం ద్వారా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని హెచ్చరించారు. వర్మీ కంపోస్ట్ ఎరువు తయారీ చేసుకోవచ్చని సూచించారు. చెత్త సేకరణ విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, సిబ్బంది, పట్టణ మహిళలు పాల్గొన్నారు.

## 15వ వార్డులో మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు

**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డాపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కిష్టయ్యపల్లి, దాచారం గ్రామాల్లో 15వ వార్డు సభ్యులు సందయ్య గారి ఇంద్రసేన పర్యటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఇంజనీర్ నరసింహరాజుతో కలిసి గ్రామాల్లో ఉన్న పలు సమస్యలను పరిశీలించారు. గ్రామాల్లో ప్రభుత్వ బోర్లు, వాటర్ లైన్ సమస్యలు, తాగునీటి సరఫరా లోపాలు, అలాగే వీధి దీపాల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా కిష్టయ్యపల్లి, దాచారం గ్రామాల్లో తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఇంద్రసేన మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందేలా కృషి చేస్తామని తెలిపారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# మహిళను హత్య చేసిన గుర్తు తెలియని వ్యక్తులు...

పాపన్నపేట మేజర్ న్యూస్:

ఓ మహిళను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసిన సంఘటన ఏడుపాయల వద్ద మంగళవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు...కొడుపాక గ్రామానికి చెందిన బ్యాగరి సులోచన(35) కొన్నేళ్ల క్రితం భర్త మృతి చెందడంతో అప్పటి నుంచి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది.మెదక్ లో కూలీ పనులకు వెళ్తూ జీవిస్తుంది.కాగా సోమవారం ఉదయం ఇంట్లో నుంచి కూలీ పనుల కోసం వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు.దీంతో ఇంటి వద్ద ఉన్న కుమారుడు రాజేష్ బంధువులకు సమాచారం అందించాడు.చుట్టూ పక్కల వెతికారు.ఆచూకీ లభించలేదు.మంగళవారం ఉదయం అటుగా వెళ్లిన స్థానికులు ఏడుపాయల సమీపంలోని చెలిమకుంట వద్ద అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతదేహన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.మృతురాలి ముఖంపై కర్రతో దాడి చేసిన బలమైన గాయం ఉండడంతో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఉంటారని భావిస్తున్నారు.మృతురాలి సోదరుడు దేవయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# కొల్చారం గ్రామ అభివృద్ధి మా లక్ష్యం:



కొల్చారం మేజర్ న్యూస్...

మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం పంచాయతీ కార్మికులు గత రెండు రోజులు గా విధులకు రాకపోవడంతో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్య లు ఉపసర్పంచ్ కార్మికుల విధులను నిర్వహించారుపారిశుద్ధ్య మంచినీటి సౌకర్యానికి కొల్చారం గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని గమనించిన కొల్చారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ చెందిన వార్డ్ సభ్యులు ఉప సర్పంచ్ కోరంపల్లి రాణి గోపి గ్రామపంచాయతీ కార్మికుల విధులు నిర్వహించారు మంచినీటి సౌకర్యాన్ని ప్రజలకు అందించారు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్దామని తెలిపారు కొల్చారం ఉపసర్పంచ్ కోరంపల్లి రాణి గోపి కృష్ణ వనమాల రాణి శ్రీధర్ చింతల లక్ష్మీ కృష్ణ గడ్డం హేమలత యాదగిరి షేకులు యాదగిరి ఎర్రోళ్ల శీను సత్యనారాయణ పాల్గొన్నారు.

# టీ జంక్షన్ నుండి రెండో బ్రిడ్జి వరకు 32 సీసీ కెమెరాలు ప్రారంభించిన జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు:

మెదక్ మేజర్ న్యూస్...



కొల్చారం మండలంలోని పోతన శెట్టిపల్లి పరిధిలోని ఏడుపాయల టీ జంక్షన్ ప్రాంతంలో భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా కొత్తగా ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభించారు. టీ జంక్షన్ నుంచి రెండో బ్రిడ్జి వరకు ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. సీసీ కెమెరాల నిఘా ద్వారా దొంగతనాలు, ప్రమాదాలు మరియు ఇతర అవాంఛనీయ సంఘటనలను నియంత్రించడంలో పోలీసులకు సులభతరం అవుతుందని చెప్పారు. సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతంలో జరిగే ప్రతి కదలికపై నిఘా ఉండటంతో నేరాలను తగ్గించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి శాంతి భద్రతలను కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానికులు చలం యాదగిరి, పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పంపిణీ..

రామాయంపేట మేజర్ న్యూస్



పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు నిజాంపేట మండలం నార్ల పూర్ గ్రామంలోని హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ని బీజేపీ సీనియర్ నాయకులు బోయిని ప్రణయ్ కుమార్ సహకారంతో ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పరీక్షా ప్యాడ్స్ తో పాటు వాటర్ బబుల్స్ అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు టీవీలకు మొబైల్ ఫోన్ లకు దూరంగా ఉండాలన్నారు. పదవ తరగతి పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించి హై స్కూల్ పేరును జిల్లా మొదటి స్థానంలో తెచ్చే విధంగా విద్యార్థులు కష్టపడి చదవాలని తెలిపారు. ఇకపై స్కూల్లో ఏ అవసరమైన ముందుండి పని చేస్తానని పై అధికారులకు విన్నవిస్తామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ స్రవంతి,మాజీ ఉపసర్పంచ్ సంజీవులు, గ్రామ వార్డ్ మెంబర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష సామగ్రి అందజేత

పెద్దశంకరంపేట మేజర్ న్యూస్

సాంఘీక సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు మంగళవారం పరీక్ష సామగ్రి అందజేశారు. చదువుకుంటున్న 8,9 తరగతుల విద్యార్థులకు 8 రకాల పరీక్ష సామగ్రి, పదోతరగతి విద్యార్థులు పది రకాల విద్యార్థులకు ఆల్ఇన్వన్ బుక్లెట్లను అందించడం జరిగిందని విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుని హాస్టల్ వెల్ఫేర్ అధికారి సత్యం వసతి గృహంలో సామగ్రిని అందించారు గత మూడు నెలల క్రితం పది త్తను ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలి.....



మద్దూర్/మేజర్ న్యూస్....

ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపీడీవో వీర రాజు అన్నారు. మంగళవారం మండలంలోని కూటిగల్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని తమ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసారం బాలకృష్ణ, హౌసింగ్ ఏఈ చిన్ను సహాని, ఉప సర్పంచ్ గొల్లపల్లి వేణు గౌడ్, పంచాయతీ కార్యదర్శి అనిత, బండి కృష్ణ గౌడ్, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణకు పశువులకు టీకాలు వేయించాలి.....

మద్దూర్/మేజర్ న్యూస్.....

గాలికుంటు వ్యాధి నివారణ కు పశువులకు టీకాలు తప్పనిసరిగా రైతులు వేయించాలని గ్రామ సర్పంచ్ బర్మ రాజ మల్లయ్య అన్నారు. మంగళవారం బైరాన్ పల్లి గ్రామంలో పశు వైద్యాధికారి డాక్టర్ సాజిద్ అలీ ఆధ్వర్యంలో 8వ విడత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి బైరాన్ పల్లి గ్రామ సర్పంచ్ బర్మ రాజమల్లయ్య హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశు వులలో సంభవించే గాలికుంటు వ్యాధి వల్ల పశుపోషకులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని దానిని అరికట్టేందుకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ టీకాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశువుల ఆరోగ్యం పట్ల రైతులు అప్రమంగా ఉండాలని పశు వైద్యుల సూచనలు పాటిస్తూ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిద్ధులు, వార్డ్ సభ్యులు రమేష్, రైతులు ఇమ్మడి సంజీవరెడ్డి, నారదాస్ రమేష్, దేవనూరి దేవదాస్, బలరాములు, పురుషోత్తం,పశు వైద్య కేంద్ర సిబ్బంది, గోపాల మిత్రుడు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి....

పాపన్నపేట మేజర్ న్యూస్:

ఆటో అదుపుతప్పి చెట్టుకు ఢీకొన్న ఘటనలో తీవ్ర గాయాలై ఒకరు మృతి చెందిన సంఘటన పాపన్నపేట గ్రామ శివారులో మంగళవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...పాపన్నపేట గ్రామానికి చెందిన ఆరే కటికే మోహన్(53) ఏడుపాయల వద్ద మేకల కట్టింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.మంగళవారం ఉదయం ఏడుపాయలకు వెళ్తున్నానని ఇంటి నుంచి బయటకు వెళ్లాడు.ఏడుపాయలకు వెళ్లి ఆటోలో ఇంటికి తిరిగి వస్తుండగా పాపన్నపేట శివారులోని రాగానే ఇతను ప్రయాణిస్తున్న ఆటో అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టింది.దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న మోహన్ కు తీవ్రగాయాలయ్యాయి.స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతుడి భార్య రాజమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

తూప్రాన్ మేజర్ న్యూస్

తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి మరియు తూప్రాన్ మండల పశువైద్యాధికారి డాక్టర్ లక్ష్మి ప్రారంభించారు వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పశువులలో గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాల కార్యక్రమం మార్చి 10 నుండి ఏప్రిల్ 9 వరకు నిర్వహించడం జరుగుతుందని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు. గాలికుంటు వ్యాధి వైరస్ వ్యాప్తి వలన ఒక పశువు నుండి మరో పశువుకు వేగంగా సోకుతుంది అని వ్యాధి గ్రస్త పశువు నోట్లో మరియు గిట్టలలో పుండ్లు ఏర్పడి మేయడం నడవడం జరుగదు అని అధిక జ్వరం వస్తుంది పాడి పశువుల పాల ఉత్పత్తి తగ్గుతుంది నోట్లో నుండి చొంగ కారుతుంది పశువుల పునరుత్పత్తి సామర్థ్యం తగ్గిపోతుంది అని రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం లో పశు వైద్య ఉప కేంద్రం పశువైద్య సహాయకులు లింగమూర్తి గోపాలమిత్ర అశోక్ గ్రామ వార్డు మెంబర్లు, రైతులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో... విస్తృతంగా సేవా కార్యక్రమాలు.....

## కలెక్టర్.. అడిషనల్ కలెక్టర్ కు ఘనంగా సన్మానం.......



**రామాయంపేట మేజర్ న్యూస్** ...............................

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ ఆధ్వర్యంలో మారుమూల గ్రామీణ ప్రాంతాలలో ఆర్తు లకు సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలని రెడ్ క్రాస్ అధ్యక్షులు, కలెక్టర్ శ్రీమతి ప్రతిమ సింగ్ అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ కార్య వర్గ సభ్యులు నూతన కలెక్టర్ శ్రీమతి ప్రతిమ సింగ్ ను మర్యాదపూర్వకంగా మంగళవారం మధ్యాహ్నం కలెక్టర్ ఆఫీస్ లో కలిసి మహిళా ఉత్సవ సందర్భంగా గౌరవంగా కలెక్టర్ ను సన్మానించారు.సన్మానించిన తర్వాత శాఖ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో సభ్యులు చర్చించిన విషయాలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ ఆఫీసులో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యకలాపాల కోసం ఒక గదిని కేటాయించాలని వారు కోరారు. ఇదే విషయాన్ని గతంలో ఉన్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు వారు వివరించారు. జిల్లాలో ఇంతవరకు చేపట్టిన సేవా కార్యక్రమాల ను కలెక్టర్ దృష్టికి వారు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ లైన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర శాఖ సభ్యులు సింగం శ్రీనివాసరావు వైస్ చైర్మన్ శ్రీ లక్ష్మణ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి టి సుభాష్ చంద్రబోస్,కోశాధికారి డి.జి.శ్రీనివాస శర్మ, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి, మద్దెల సత్యనారాయణ, వి దామోదర్ రావు,నాాఎం ప్రసాద్, మెట్టు యాదగిరి, మద్దెల రమేష్, నవాజ్, జలాలుద్దీన్ జలాలుద్దీన్, సభ్యులు శ్రీనివాస్ సతీష్ రావులు పాల్గొన్నారు. అంతకు ముందు సభ్యులందరూ రెడ్ క్రాస్ మెదక్ శాఖ ఉపాధ్యక్షులు మెంచు నగేష్( అడిషనల్ కలెక్టర్ ను) కూడ గౌరవప్రదంగా కలిసి సన్మానించడం జరిగింది. కాగా రెడ్ క్రాస్ మెదక్ శాఖ పక్షాన నూతన కలెక్టర్ శాఖ అధ్యక్షులు ప్రతిమ సింగ్ మొదటి సేవా కార్యక్రమాన్ని, చైర్మన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి రూపొందించిన నేత్రదాన అవగాహన గోడపత్రికను కలెక్టర్ శ్రీమతి ప్రతిమసింగ్ ఆవిష్కరించారు.

గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలను విస్తరించాలి....

జిల్లా శాఖ చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి..

రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగశీ శ్రీనివాసరావు......

గ్రామీణ ప్రాంతాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను మరింత విస్తృత పరచాలని జిల్లా శాఖ చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగం శ్రీనివాసరావు తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశంలో ఇండియన్ రెడి క్రాస్ సొసైటీకి మంచి గుర్తింపు,ప్రాధాన్యత ఉందన్నారు.

## వాటర్ప్లాంట్ ప్రారంభం

**పెద్దశంకరంపేట మేయర్ న్యూస్**

మండల పరిధిలోని చీలాపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వాటర్ప్లాంట్ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాయిని మధు, సర్పంచ్ జగ్గు కవిత, ఎంపీఓ జాకీర్హుస్సేన్లు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా గ్రామపంచాయితీ ఆవరణలో వాటర్ ప్లాంటు ప్రారంభించామని, ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని, గ్రామాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్రెడ్డి, ఉపసర్పంచ్ నర్సింలు, వార్డు సభ్యులు కాశయ్య. గురు,మల్లయ్య, జానయ్య,సాయిరెడ్డి, విజయ్, ప్రతాప్రెడ్డి తదితరులున్నారు.

## బైపాస్ బాధితుల లొల్లి.

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ఎదుట గోడు.**

**పరిహారం సరిపోదన్న నిర్వాసితులు.**

**పెంచి ఇవ్వకపోతే భూములివ్వం.**

**కలెక్టర్,ఆర్డిఓ లతో ఫోన్లో మాట్లాడిన మైనంపల్లి.**



**రామాయంపేట,మేజర్ న్యూస్**

రామాయంపేట బైపాస్ బాధితులు మరో మారు భూములు ఇవ్వమంటూ పొండికేశారు. మొదట ధరలు పెంచి ఇస్తామన్న రెవెన్యూ ఉన్నతాధికారులు మాట మారుస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నాడు 100 మందికి పైగా భూములు కోల్పోతున్న వారు మైనంపల్లి తో భేటీ అయ్యారు.సుమారు రెండు గంటల పాటు తమకు న్యాయం చేయాలని కోరారు. దీంతో జోక్యం చేసుకున్నా మైనంపల్లి కలెక్టర్ ప్రతిమాసింగ్, ఆర్డిఓ రమాదేవిలతో వేర్వేరుగా ఫోన్లో మాట్లాడారు. నష్టపరిహారం పెంచాల్సిందిగా బాధితుల పక్షాన మైనంపల్లి డిమాండ్ చేశారు. ఎందుకు అధికారులు సైతం అంగీకరించడం జరిగింది.

## పారిశుధ్యం పై అవగాహన కలిగి ఉండాలి

**రామాయంపేట మేజర్ న్యూస్**



పారిశుధ్యం పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, పరిసరాల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. నిజాంపేట మండలం నందిగామ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో పరిసరాలు పరిశుభ్రత పై గ్రామస్తులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పారిశుధ్యం పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల స్వప్న రమేష్, పాలకవర్గం సభ్యులు ఉన్నారు.

## సేంద్రియ వ్యవసాయం సాగుపై అవగాహన కార్యక్రమం

**రామాయంపేట మేజర్ న్యూస్**

రామయంపేట మండల కేంద్రం లోని రాయిలాపూర్ రైతు వేదికలో రైతులకు ఆత్మ సౌజన్యంతో సహచర అభ్యాసం కార్యక్రమంలోభాగంగా సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించడం జరిగింది. సోమ లింగారెడ్డిరామాయంపేట ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ సేంద్రియ వ్యవసా యంతో నేల ఆరోగ్యం కాపాడాలని, భూసారం పెంపు, సేంద్రియ ఎరువుల వాడకం, పచ్చిరొట్ట ఎరువుల లాభాలు మరియు ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, నీమాస్త్రం మరియు పంచగవ్య తయారీ విధానం మరియు ఉపయోగించే విధానం గురించి రైతులకు వివరించారు మరియు లీవ్ పామ్ డిప్యూటీ మేనేజర్ అశోక్ గారు మాట్లాడుతు ఆయిల్ పామ్ సాగు యాజమాన్యం గురించి మరియు డ్రిప్పు సబ్సిడీ ల గురించి రైతులకి వివరించారు. నిజాంపేట్ మండలంలోని కల్వకుంట గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు రాజేశ్వర్ రెడ్డి అనుభవాలను రైతులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మండల వ్యవసాయ అధికారి భరత్ కుమార్ , రామాయంపేట మరియు నిజాంపేట్ మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, సర్పంచ్ లు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పక్కగా భూ హక్కులకోసం రీసర్వే

### జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

పక్కగా భూ హక్కుల కోసం రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ వివరించారు. మంగళవారం రామాయంపేట మండలంలోని అక్కన్నపేట గ్రామంలో నిర్వహించిన భూభారతి రీ సర్వే అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. 100 సంవత్సరాల పూర్వం నిజాం ప్రభుత్వం 35 నుంచి 40 సంవత్సరాల మధ్య కష్టపడి పనిచేసి భూమి నక్ష ను రూపొందించడం జరిగిందన్నారు. అప్పటినుంచి కొన్ని గ్రామాల్లో భూనక్షల్లో సమస్యల తలెత్తయన్నారు. వాటిని పరిశీలించి పరిష్కరించేందుకే భూ రీ సర్వే కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసి ప్రతి భూ కమతానికి ఆన్లైన్ డిజిటలైజేషన్లో పొంద పరుస్తామన్నారు. ఏలాంటి భూ వివాదాలు లేకుండా చేసి,భూమికి భూధార్ ను అందించడం జరుగుతుందన్నారు. భూమి ప్రతి రైతుకు ఒక సెంటిమెంట్ అని ,భూమికోసం రైతులు పరితపిస్తూఉంటారన్నారు. భూ సమస్యలు లేకుండా చేయడమే దీని ఉద్దేశం అన్నారు.జిల్లాలో 24 గ్రామాల్లో భూ రిసర్వే ను శాస్త్రీయంగా నిర్వహించి రైతుల భూ హక్కులను పరిరక్షిస్థామన్నారు. భూ రిసర్వే అనంతరం విదేశాల్లో ఉన్న వాళ్ళు సైతం పక్కగా వారి భూమిని పరిశీలించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి,ఎ .డి ల్యాండ్ సర్వే కిషన్, డి.పి ఆర్ ఓ రామచంద్ర రాజు,తహసిల్దార్ రజనీ,ఎంపీడీవో గ్రామ సర్పంచ్ , యాదగిరి ఉప సర్పంచ్ ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మతల్లి కళ్యాణ మహోత్సవం.

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంటలో గౌడ కులస్థుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ రేణుక ఎల్లమ్మ - జమదగ్ని కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారని పురోహితులు వేలేటి రామ్మోహన్ శర్మ, విశ్వేశ్వర శర్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళ వాయిద్యాలు, వేద మంత్రాల నడుమ శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మహర్షి ల కళ్యాణ వేడుకతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆ అమ్మవారి కృప గ్రామ ప్రజలపై ఉండాలని ప్రతి సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడి పంటలు సుభిక్షంగా పండాలని వేడుకున్నామన్నారు. అనంతరం గ్రామస్తులకు భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

